మరో ప్రజా సంకల్పం

బుధవారం, 25 నవంబరు 2026 | Evening News Bulletin | పేజీలు : 5

ప్రతి రోజూ సాయంత్రం మరో ప్రజాసంకల్పం ఈ-పేపర్‌లో వచ్చే సమాచారం కోసం ఈ QR కోడ్‌ను స్కాన్ చేసి వాట్సాప్ ఛానల్‌లో జాయిన్ అవ్వండి.

టీడీపీ డీఎన్‌ఏ రౌడీయిజం!

మంత్రుల నుంచి ఎమ్మెల్యేల దాకా రౌడీయిజమే

స్థానిక ఎన్నికల్లో ఎదుటివాడు నిలబడకూడదట.. ఇక ఎన్నికలెందుకు?

ఎదుటివాడు పోటీలో నిలబడకూడదు.. నామినేషన్ వేయడానికి కూడా రాకూడదు.. పత్రాలు లాగేసుకోవాలి, చించేయాలి, తరిమేయాలి, దాడులు చేయాలి.. హెచ్చరించాలి.. రౌడీయిజం, గూండాయిజం చేయాలి. ఏం చేసినా మనకు అడ్డు ఎవరూ రాకూడదు.. స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా ఇదీ పచ్చపార్టీ నేతల తీరు. మైకులు చేతపట్టుకుని బహిరంగంగా రౌడీయిజం చేస్తామంటూ మంత్రులే స్వయంగా హెచ్చరికలు చేస్తూ పేట్రేగిపోతుంటే ఇక కిందిస్థాయి నాయకులు, కార్యకర్తలు ఏరకంగా తయారవుతారో ప్రత్యేకించి చెప్పాల్సిన పనిలేదు. రాష్ట్ర వ్యాప్తంగా వెన్నుపోటు పార్టీ నేతల దౌర్జన్యకాండ, రౌడీయిజం వీడియోలు నెట్టింట వైరల్‌గా మారాయి. దుర్మార్గపు వ్యాఖ్యలు తీవ్ర చర్చనీయాంశమయ్యాయి.

- ప్రజాస్వామ్యానికి పాతరేస్తూ పట్టపగలు పచ్చ గూండాయిజం
- మేం కొడితే కేసు ఉండదు.. మీరు కొడితే కేసుంటుందన్న టీడీపీ ఎమ్మెల్యే ఉగ్ర
- ఎగబడి ఆపండి.. నామినేషన్ వేయనీకి లేదంటూ మాధవీరెడ్డి బరితెగింపు
- రౌడీయిజం చేయాలంటూ మంత్రి రాంప్రసాద్‌రెడ్డి బహిరంగ వ్యాఖ్యలు
- బూత్‌లోకి రావొద్దంటూ వెంకటగిరి ఎమ్మెల్యే హెచ్చరికలు
- కష్టపడి రిగ్గింగ్ చేశామంటూ అనంతలో పచ్చనేత కామెంట్లు
- మాకు ఓటేయకుంటే ఉద్యోగాలు ఊడుతాయని సత్యకుమార్ బెదిరింపులు
- గూండాయిజమే చేస్తామంటూ పరిటాల సునీత అనుచరుల హల్‌చల్
- వెన్నుపోటు పార్టీకి ఎన్నికల్లో పోటీ అంటే అంతభయమా?
- ప్రత్యర్థి పార్టీపై ఈ దౌర్జన్యకాండ ఏంటి? హూంకరింపులేంటి?
- ప్రజాస్వామ్యంలో ఉన్నామా? పచ్చస్వామ్యంలో ఉన్నామా?
- రాష్ట్ర వ్యాప్తంగా చర్చనీయాంశమైన టీడీపీ గూండాయిజం
- టీడీపీ నేతల రౌడీయిజం హెచ్చరికలను ప్రజలు గమనించాలి



- పోలీస్ వ్యవస్థ, ఎన్నికల వ్యవస్థ, రాజ్యాంగ వ్యవస్థలు కళ్లు తెరవాలంటున్న విశ్లేషకులు
- లేకపోతే రేప్పొద్దున ఎన్నికలనేవి జరగవని, బలప్రదర్శనలే ఉంటాయన్న ఆందోళన

- మిగతా 2,3 పేజీల్లో..

టీడీపీ మంత్రులు, ఎమ్మెల్యేలు, నాయకుల రౌడీయిజం ఇదిగో..

ఎగబడండి.. నామినేషన్ పడనీకి లేదు



జమీల్ వస్తున్నాడా.. జమీల్ వస్తుండగానే ఎగబడండి.. ఆ నామినేషన్ పడనీకి లేదు. ఏముండదు ఆడ.. ఏదన్నా జరగనీ.. పడనీకి లేదు.ఆమె ఉందా ఇంకా.. ఓకే. ఎగబడి.. నిలబడి ఆపండి. ఆడొల్లొచ్చినా, మగోల్లొచ్చినా ఎవరొచ్చినా పడనీకి లేదు. ఇది నీకు ఛాలెంజ్.

- కడప ఎమ్మెల్యే మాధవీ రెడ్డి

రౌడీయిజం చేయాలి



మా రాయచోటిలో కూడా తెలుగుదేశం 20 ఏళ్ల చరిత్రలో మున్సిపాలిటీ పుడితే, ఒకప్పుడు నేను ఒక సీటు కోసం రాయచోటిలో కొట్లాడాను. ఇప్పుడు 44 వార్డులు గెలిపించుకున్నాం. అలాగే 68 ఎంపీటీసీలుంటే, 68 ఎంపీటీసీలూలు గెలిచాం. సర్పంచులు అయితే కుప్పం, మంగళగిరిని మించిపోయినా నేను. 72 గెలిచా, 85కు. ఇంకా 11 ఉన్నాయి. అన్నీ గెలుస్తాం 26వ తేదీ పోలింగ్‌లో. ఏదో గొప్పగా చెప్పడం లేదు, ఇది రౌడీజం అని ఎదుటోడు అంటాడు. నేను అనేది ఒకటే, మనము అన్నీ చేయాలి, రౌడీజం చేయాలి, మంచి చేయాలి, చెడ్డ చేయాలి. ఎదుటివాడు నిలబడకూడదు. అలా చేసి చూపించాం.

- మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి

మీరు కొడితే కేసుండదు.. వాళ్లు కొడితే కేసు ఉంటుంది



ఆ ఉద్యోగాలు మనతో ఉన్నవాళ్లకు వేస్తే వాళ్లకు ఇస్తాం. రేపు సీఎం రిలీఫ్ ఫండ్ గానీ, ఇంకే పని అయినా, ఏది కానీ ఉండదు. ఒకటి గుర్తుపెట్టుకోండి, మీరు కొడితే కేసు ఉండదు, వాళ్లు కొడితే కేసు ఉంటుంది. అర్థమైందా? మీరు.. వాళ్లు భయపెడుతున్నారు, వీళ్లు భయపెడుతున్నారు అనగానే.. పోలీసు వాళ్లు, ప్రభాకర్ మామయ్య ఏం చెబితే అది జరుగుద్ది. అది నేను చెప్పేశా ఆల్రెడీ.

- కనిగిరి ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి

రేపు ఎవడు వస్తాడు.. ఎవడూ రాడు



నా మాట విను. నీకు ఎంత గౌరవంగా చూస్తానో చూస్తుండు. దీని వల్ల వచ్చేసింది ఏమీ లేదు.నా మాట విను. సింగిల్ మాట. డిస్కషన్ వద్దు. నా మాట గౌరవించు నీ ఇబ్బందులన్నీ తీర్చే బాధ్యత నేను తీసుకుంటాను. ఇంక అందులో సందేహం లేదు.ఎవరు చెప్పినా వినను.డైరెక్ట్ నీకు మాట్లాడతాను.దీని వల్ల నీకు వచ్చిందేమీ లేదు కదా. భవిష్యత్తు అంతా మనమే కదా. ఇంకొకడు రేపు వస్తాడేటి? ఎవడూ రాడు కదా? ఆలోచించే టైమ్ కూడా లేదు. ఇవన్నీ ఒక్కరోజే ఉంటాయి. రేపటి నుంచి ఏమీ ఉండదు ఇంక.

- మంత్రి అచ్చెన్నాయుడు బెదిరింపులు

టీడీపీ డీఎన్‌ఏ రౌడీయిజం!

చంద్రబాబూ.. ఈ ప్రశ్నలకు బదులేది?

1 రాష్ట్రంలో ఎన్నికలు ప్రశాంతంగా జరుగుతున్నాయని మీరు చెబుతున్న మాటలకు, క్షేత్రస్థాయిలో మీ పార్టీ కాలకేయులు చేస్తున్న అరాచకాలకు ఏమైనా బ్యాలెన్స్ ఉందా? మీకు గెలుపులే కనిపిస్తున్నాయా? 'రౌడీయిజం చేయాలి' అని మీ మంత్రి అందరి ముందూ చెబితే, ఎన్నికలు అత్యంత ప్రశాంతంగా జరిగాయని ప్రజల కళ్లలోకి చూసి ఎలా చెప్పగలరు? మీ మంత్రి మాటే మీ మాటకు అడ్డురావడం లేదా?

2 ఒకప్పుడు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మీరడిగిన హక్కు ఇప్పుడేమైంది? మీ అభ్యర్థి నామినేషన్ వేయకుండా ఎవరైనా గుమ్మం దగ్గర నిలబడితే ప్రజాస్వామ్యం ఖూనీ అయిందనేవారు కాదా? ఈరోజు అదే మాట వైయస్సార్‌సీపీ అభ్యర్థి అంటే మీ సమాధానం ఏమిటి?

3 'ఎదుటివాడు నిలబడకూడదు' అన్నది మీ పార్టీ విధానమా? కాదంటే ఆ మాట అన్న మంత్రిని నలుగురి ముందూ ఎందుకు తప్పపట్టరు? విజయాన్ని సభ పెట్టి చెప్పుకున్నప్పుడు, తప్పును కూడా అంతే బహిరంగంగా సరిదిద్దాలి కదా!

4 మీ కార్యకర్త కొడితే కేసు ఉండదని ఎమ్మెల్యే భరోసా ఇస్తే, దెబ్బతిన్నవాడికి భరోసా ఎవరిస్తారు? పోలీస్‌స్టేషన్‌కు వెళ్లబోయే మనిషి ముందుగా ఎదుటివాడి పార్టీ జెండా చూసుకోవాలా? మీ పాలనలో చట్టానికి తెచ్చే గౌరవం ఇదేనా?

5 ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఓటేసినవాడూ ఈ రాష్ట్ర పౌరుడే కదా? ఆస్పత్రిలో పనిచేసే ఉద్యోగి జీతానికీ, ఆ కుటుంబానికి రేపు అవసరమయ్యే సీఎం రిలీఫ్ ఫండ్‌కూ పార్టీ విధేయతను షరతుగా పెడితే, ఇక ప్రభుత్వానికీ పార్టీ ఆఫీసుకూ తేడా ఏముంటుంది?



6 నామినేషన్ గుమ్మం దగ్గరే ప్రత్యర్థిని ఆపేస్తే, మీరు గెలిచింది ఎవరి మీద? ఓటరు ముందుకు ఇద్దరినీ రానిచ్చి తీర్పు కోరే ధైర్యం లేనప్పుడు, ఏకగ్రీవాల సంఖ్య చూపించి ప్రజలు మావైపే ఉన్నారని ఎలా చెప్పుకుంటారు?

7 పోలీసులకు నేనే సూచనలు ఇస్తున్నానని మీ ఎమ్మెల్యే చెప్పుకోవడం మీకు అభ్యంతరంగా అనిపించదా? రక్షణ కావాలంటే తనను అడగమనే నాయకుడి ఎదుటే పోలీసు అధికారి ఎన్నికలు నిర్వహించాల్సి వస్తే, ఆ అధికారి స్వతంత్రంగా పనిచేస్తున్నారని ప్రజలెలా నమ్మాలి?

8 జెండా పట్టుకున్నవాడి బెదిరింపులకూ, మంత్రి కుర్చీలో ఉన్నవాడి బెదిరింపులకూ తేడా మీకు తెలియదా? 'భవిష్యత్తు అంతా మనమే' అని మంత్రి గుర్తుచేస్తే, రేపు ఏ పనికైనా ఆ ప్రభుత్వం దగ్గరకే వెళ్లాల్సిన సామాన్యుడు ఎంత ఒత్తిడికి గురవుతాడో ఒక్కసారి ఆలోచించారా?

9 పదవుల పంపకంలో తేడా వస్తేనే పోలింగ్ సంగతులు బయటకు రావాలా? మీ పార్టీ కార్యకర్తే రిగ్గింగ్ ప్రస్తావన తెచ్చినప్పుడు నిజం తేలాలని అడిగే తొలి వ్యక్తి మీరే కావాలి కదా! గెలుపు మీద నమ్మకం ఉంటే విచారణకు వెనకడుగెందుకు?

10 మీరు ముఖ్యమంత్రి పీఠంపై కూర్చున్నది ఎవరి కోసం? మీకు ఓటేసినవాడికి మాత్రమే అండగా ఉండటానికా? మీకు ఓటేయని వాడికి అన్యాయం జరిగినా చూసుతూ ఊరుకోవడానికా? మీ నేతల మాటలకు హద్దు పెట్టకపోతే, ఆ అరాచకానికి మీ మౌనమే అండ అనుకోవడానికా? ఈ ప్రశ్నలకు ఏమని బదులిస్తారు?

టీడీపీ డీఎన్‌ఏ రౌడీయిజం!

టీడీపీ మంత్రులు, ఎమ్మెల్యేలు, నాయకుల రౌడీయిజం ఇదిగో..



వాళ్లు బూత్‌లోకి రావద్దు:

మనకి ఏం కావాలో అది చేయొచ్చు. కాళ్లు, కీళ్లు ఇరగ్గొట్టిస్తా చెప్తా ఉండా. అలాంటి వాళ్లు ఎవరైనా ఉంటే మాత్రం ఏరేస్తా. అది కూడా నేను ఇన్‌స్ట్రక్షన్స్ ఇస్తున్నా పోలీసు వాళ్లకి. డీఎస్పీ వచ్చి కూర్చుంటాడు. జాగ్రత్తగా మీరు ఎలక్షన్ చేయండి. వాళ్లు పూర్తిగా బూత్‌లోకి రావద్దు. మీరు నీతి నిజాయితీ చూపిస్తే, అవతల క్యాండిడేట్ పూర్తిగా రావద్దు, నామినేషన్ వేయొద్దు. మీరు ఎట్లా చేస్తారో నాకు తెలియదు. మీకు ప్రొటెక్షన్ కావాలంటే చెప్పండి, నేను పంపిస్తా.

- వెంకటగిరి ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ



మాకు ఓటు వేయకపోతే ఉద్యోగాలు పోతాయ్

బీజేపీ అభ్యర్థికి ఓట్లు వేయకపోతే ఉద్యోగాల నుంచి తొలగిస్తాం.. అనంతపురం మునిసిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో మంత్రి సత్యకుమార్ ప్రలోభాలు.. కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను పిలిపించి బెదిరింపులు.. కాంట్రాక్ట్ ఉద్యోగులను స్వయంగా మంత్రి వద్దకు తీసుకెళ్లిన అనంతపురం జీజీహెచ్ ఆర్ఎంఓ హేమలత.. మంత్రి సత్యకుమార్ అధికార దుర్వినియోగం పై సర్వత్రా విమర్శలు వ్యక్తమయ్యాయి.

- మంత్రి సత్యకుమార్ యాదవ్

నిన్ను చంపేయాల్సింది.. నామినేషన్ వేస్తే నీ కర్మ..

- బీసీ నేత విజయభాస్కర్‌పై దాడిచేసి బలవంతంగా మంత్రి వద్దకు తీసుకెళ్లిన టీడీపీ మూకలు



విజయభాస్కర్

సాక్షి, టాస్క్‌ఫోర్స్: మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో అన్నమయ్య జిల్లా రాయచోటిలో తెలుగుదేశం పార్టీ మూకలు రెచ్చిపోయాయి. వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, బీసీ నేత విజయభాస్కర్ శుక్రవారం కౌన్సిలర్‌గా నామినేషన్ వేసేందుకు అవసరమైన పత్రాల కోసం గురువారం తహసీల్దారు కార్యాలయానికి వెళగా.. విషయం తెలుసుకున్న టీడీపీ

నామినేషన్ వేస్తే తీవ్ర పరిణామాలు

రాయచోటికి చెందిన వైయస్సార్‌సీపీ బీసీ నేత విజయభాస్కర్ వ్యవహారం చూస్తే.. కౌన్సిలర్‌గా నామినేషన్ వేయడానికి పత్రాల కోసం తహసీల్దార్ కార్యాలయానికి వెళ్లిన తనపై టీడీపీ వర్గీయులు దాడిచేసి మంత్రి దగ్గరకు తీసుకెళ్లారని, అక్కడ నామినేషన్ వేస్తే పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని బెదిరించారు. 'ఎదుటివాడు నిలబడకూడదు' అని తర్వాత సభలో ప్రకటించిన మంత్రిని ఆ మాటకు అర్థమేమిటని అడగాల్సిన బాధ్యత ముఖ్యమంత్రికి లేదా?

- బీసీ నేతకు టీడీపీ బెదిరింపులు

వేరే వాళ్లను నామినేషన్ వేయనిచ్చే ప్రసక్తే లేదు

- టీడీపీ నేత బొమ్మిరెడ్డిపల్లె సుబ్బరాయుడు



మాట్లాడుతున్న సుబ్బరాయుడు

వెల్దుర్తి: ఎంపీటీసీ, జెడ్పీటీసీ

కష్టపడి రిగ్గింగ్ చేసినా ఫలితం లేదు

ఈరోజు సోదనపల్లి పంచాయతీలో టీవీల్లో, పేపర్లలో అంతా వచ్చింది. అక్కడ రిగ్గింగ్ జరిగిందని. అంత కష్టపడి అంత చేసినా సరే మాకు ఈరోజు ఏం మేలు జరుగుతోంది?

- శింగనమలలో టీడీపీ నేత





గూండాయిజం చేస్తాం.. చెడ్డపనులు చేస్తాం

ఈ ఊరోడు ఒకడు మొన్న వడ్డిపల్లిలో కూర్చొని ఇదేమి రాజ్యం ఇదేమి రాజ్యం అంటున్నాడు. లేయ్.. నా కొడకా రేయ్.. రేయ్ వీరాంజనేయులుగా.. నీ ఊర్లో నువ్వన్నా ఉండాల, నేనన్నా ఉండాల నా కొడకా.. తప్పుడు నాకొడకా.. మాది రామరాజ్యం రా. మేమే గూండాయిజం చేసుంటే నీ ఒంటిమీద గుండీ కూడా ఉండేది కాదు. ఈరోజు నుంచి గూండాయిజం చేస్తాం. ఎవడిని పిలుచుకొచ్చుకుంటావో పిలుచుకో. ఆత్మకూరుకు వచ్చి ఇంక 300 మీటర్లు వచ్చి ఉంటే మీరు రిటర్న్ పోరు నా కొడకల్లారా. రేయ్.. వీరాంజనేయులుగా నీకు మాత్రం బడితపూజ చేస్తా. నేను చెడ్డ పనులు చేపిస్తా ఇప్పుడు.

- పరిటాల సునీత అనుచరుడి అరాచకం

వెల్దుర్తిలో అరాచకాలు

కర్నూలు జిల్లా వెల్దుర్తిలో టీడీపీ నేత బొమ్మిరెడ్డిపల్లె సుబ్బరాయుడు మరో అడుగు ముందుకేశారు. ఇతర పార్టీలవారిని నామినేషన్లు వేయనిచ్చే ప్రసక్తే లేదంటూ, ఎంపీడీఓ కార్యాలయం వద్ద పార్టీ శ్రేణులు కాపలా ఉండాలని పిలుపిచ్చినట్లు బయటకొచ్చింది. పత్తికొండ ఎమ్మెల్యే కేఈ శ్యాంబాబు పాల్గొన్న సమావేశంలోనే ఈ మాటలు వచ్చాయి. ప్రభుత్వ కార్యాలయానికి ఎవరు రావచ్చో పార్టీ సమావేశంలో నిర్ణయిస్తే, లోపల కూర్చున్న ఎన్నికల అధికారికి తన అధికారాన్ని వినియోగించే అవకాశం ఎక్కడిది?

తాడేపల్లిలో టీడీపీ కవ్వింపు చర్యలు

తాడేపల్లిలో వ్యవహారం మరో రూపంలో కనిపించింది. మంగళగిరి-తాడేపల్లి ఎన్నికల ప్రచారంలో వైయస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయం ఎదురుగా వాహనాలు నిలిపి, కూటమి అగ్రనేతల పాత హెచ్చరికలను డీజేల ద్వారా వినిపించారు. ఓటు అడగడానికి వెళ్లాల్సింది ప్రజల గుమ్మం దగ్గరకు. ప్రత్యర్థి కార్యాలయం ఎదురుగా నిలబడి పాత బెదిరింపులను పెద్ద శబ్దంతో వినిపించడంలో ఓటరుకు చెప్పదలచుకున్నది ఏంటి?

వ్యవస్థలు కళ్లు తెరవాలి

గూండాయిజమే చేస్తామంటూ, రౌడీయిజమే మా నైజమంటూ పేట్రేగిపోతున్న టీడీపీ మంత్రులు, ఎమ్మెల్యేలు, నాయకుల తీరును ప్రజలు గమనించాలని మేధావులు సూచిస్తున్నారు. వ్యవస్థలు ఇప్పటికైనా కళ్లు తెరవాలని మేధావులు కోరుతున్నారు. వెన్నుపోటు పార్టీకి ఎన్నికల్లో పోటీ అంటే ఇంత భయమెందుకని ప్రశ్నిస్తున్నారు. ప్రత్యర్థి పార్టీపై ఈ దౌర్జన్యకాండ ఏంటి? హూంకరింపులేంటని నిలదీస్తున్నారు. ప్రజాస్వామ్యంలో పోటీ చేసే స్వేచ్ఛ ప్రతి ఒక్కరికీ ఉంటుందని, దాన్ని హరించే హక్కు ఏ ప్రభుత్వానికీ, వ్యవస్థకూ లేదని స్పష్టీకరిస్తున్నారు. పచ్చస్వామ్యం రాష్ట్రానికి, యువత భవిష్యత్తుకు తీవ్ర ప్రమాదమని కుండబద్దలు కొడుతున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా టీడీపీ గూండాయిజం వీడియోలు చర్చనీయాంశమయ్యాయి. ఇలాగే దాష్టీకాలు కొనసాగితే రేప్పొద్దున ఎన్నికలనేవి ఉండవని, ఎవరి బలప్రదర్శన వాళ్లు చేసే పరిస్థితి వస్తుందన్న ఆందోళన వ్యక్తమవుతోంది. టీడీపీ నేతల రౌడీయిజం హెచ్చరికలను ప్రజలు నిశితంగా గమనిస్తున్నారని, తగిన సమయంలో వారికి బుద్ధి చెబుతారని విశ్లేషకులు చెబుతున్నారు.

సర్పంచ్ అభ్యర్థి కిడ్నాప్

- ఓటమి భయంతో టీడీపీ నేతల దౌర్జన్యం



శ్రీసత్యసాయి జిల్లా: అమడగూరు మండలం మహమ్మదాబాద్‌లో వైయస్ఆర్‌సీపీ మద్దతుతో సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ వేసిన పాల శ్రీనివాసులు కిడ్నాప్‌కు గురయ్యారని వైయస్ఆర్‌సీపీ నేతలు ఆరోపించారు. నామినేషన్ ఉపసంహరించుకోవాలంటూ బెదిరింపులు చేసినా ఆయన వెనక్కి తగ్గకపోవడంతో ఈ ఘటనకు పాల్పడ్డారని పేర్కొన్నారు.

రాత్రి ఇంట్లో నిద్రిస్తున్న శ్రీనివాసులను అర్ధరాత్రి 12 గంటల సమయంలో కొందరు వ్యక్తులు ఇంటికి వచ్చి ఆయన భార్య ఈశ్వరమ్మ ఎదుటే బలవంతంగా తీసుకెళ్లారని కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. వైయస్ఆర్‌సీపీ పుట్టపర్తి నియోజకవర్గ సమన్వయకర్త దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి మహమ్మదాబాద్‌కు వెళ్లి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ప్రజల నుంచి వస్తున్న స్పందనను చూసి ఓర్వలేకే టీడీపీ నేతలు కుట్రలకు పాల్పడుతున్నారని దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి పేర్కొన్నారు. పల్లె రఘునాథరెడ్డికి ధైర్యం ఉంటే ప్రజాక్షేత్రంలో తేల్చుకోవాలని సవాల్ చేశారు. కిడ్నాప్‌కు గురైన అభ్యర్థి భార్య ఈశ్వరమ్మను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని వైయస్ఆర్‌సీపీ శ్రేణులకు పిలుపునిచ్చారు.

ఏలూరులో స్వర్ణలతపై దాడి అమానుషం

- దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి
- వైయస్సార్‌సీపీ అధికార ప్రతినిధి నాగమల్లీశ్వరి డిమాండ్



తాడేపల్లి: రాష్ట్రంలో మహిళలకు రక్షణ కల్పించాల్సిన కూటమి ప్రభుత్వం, మహిళలను భయభ్రాంతులకు గురిచేస్తూ దాడులు, దౌర్జన్యాలకు పాల్పడుతోందని వైఎస్సార్‌సీపీ అధికార ప్రతినిధి నాగమల్లీశ్వరి తీవ్రస్థాయిలో విమర్శించారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయంలో ఆమె మీడియాతో మాట్లాడుతూ మహిళలపై జరుగుతున్న దాడులను ప్రశ్నిస్తే బాధితులపైనే కేసులు నమోదు చేస్తున్నారని, ఇదేనా మహిళలకు కల్పిస్తున్న రక్షణ అని ప్రభుత్వాన్ని నిలదీశారు. ఏలూరులో సామాజిక కార్యకర్త నిట్టా స్వర్ణలతపై జరిగిన దాడి ఘటన ఇందుకు నిదర్శనమని పేర్కొన్నారు. స్వర్ణలతకు వైయస్సార్‌సీపీ అండగా ఉంటుందని, ఆమెకు న్యాయం జరిగే వరకు బాధితురాలి పక్షాన నిలబడతామని నాగమల్లీశ్వరి స్పష్టం చేశారు.

ఆమె ఇంకా ఏమన్నారంటే...

ప్రశ్నించినందుకే దాడి:

ప్రజలకు జరుగుతున్న అన్యాయాలను నిలదీసినందుకే స్వర్ణలతపై దాడికి పాల్పడ్డారు. ఏలూరులో గత 30 నెలలుగా జరుగుతున్న దౌర్జన్యాలు, దందాలు, అక్రమ వసూళ్ల గురించి స్వర్ణలత 22 పేజీల ఫిర్యాదులో వివరించారు. డిప్యూటీ మేయర్ పదవిలో కొనసాగాలంటే రూ.10 లక్షలు ఇవ్వాలంటున్నారు. మద్యం దుకాణాల నుంచి ఒక్కో షాపుకు రూ.5 లక్షలు వసూలు చేస్తున్నారు. ఇంత జరుగుతున్నా ప్రశ్నించకూడదా? పోలీస్ స్టేషన్లకు వెళ్లి ఫిర్యాదులు చేసినా న్యాయం జరగకపోగా, బాధితురాలిపైనే పది కేసులు నమోదు చేయడం దారుణం. పోలీసుల కళ్ల ముందే దాడి జరుగుతున్నా అడ్డుకోలేని పరిస్థితి నెలకొంది. రాష్ట్రంలో సోషల్ యాక్టివిస్టులుగా, ప్రజా సమస్యలపై ప్రశ్నించే మహిళలుగా ముందుకొస్తున్న ఆడబిడ్డలకు రక్షణ కరువైంది. మహిళలపై దాడులు జరుగుతున్నా మహిళా కమిషన్ స్పందించకపోవడం దారుణం. రెడ్‌బుక్ పేరుతో మహిళలను భయభ్రాంతులకు గురిచేసే రాజకీయాలకు స్వస్తి చెప్పాలి. స్వర్ణలతకు తక్షణమే పోలీసు రక్షణ కల్పించాలి. ఆమె ఇచ్చిన ఫిర్యాదులపై కేసులు నమోదు చేసి, దాడికి పాల్పడిన వారిని అరెస్టు చేయాలని నాగమల్లీశ్వరి స్పష్టం చేశారు.

ఎన్నికల్లో అరాచకాలను అడ్డుకోవాల్సిన

బాధ్యత జిల్లా యంత్రాంగానిదే

- వైయస్ఆర్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సతీష్‌రెడ్డి



వైయస్ఆర్ జిల్లా: వేంపల్లిలో వైయస్ఆర్‌సీపీ మద్దతుతో సర్పంచ్ అభ్యర్థిగా బరిలో ఉన్న షబ్బీర్‌కు మద్దతుగా వైయస్ఆర్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సతీష్‌రెడ్డి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో ఎన్నికలను సక్రమంగా, ప్రశాంతంగా నిర్వహించాల్సిన బాధ్యత జిల్లా యంత్రాంగంపై ఉందని పేర్కొన్నారు.

లోకేష్ ఆధ్వర్యంలో రాష్ట్రంలో అరాచక పాలన కొనసాగుతోందని, పోలీసులు, రౌడీలు, అధికారులను అడ్డం పెట్టుకుని ఎన్నికల్లో అక్రమాలకు పాల్పడుతున్నారని సతీష్‌రెడ్డి మండిపడ్డారు. వైయస్ఆర్‌సీపీ అభ్యర్థులను నామినేషన్లు వేయకుండా అడ్డుకోవడంతో పాటు గ్రామాల్లో ఓటు వేసేందుకు వెళ్తున్న ప్రజలను కూడా అడ్డుకుంటున్నారని పేర్కొన్నారు.

కూటమి నాయకుల అరాచకాలను అధికారులు, పోలీసులు మౌనంగా చూస్తే రాష్ట్రంలో శాంతిభద్రతలు మరింత దిగజారుతాయని హెచ్చరించారు. అవినీతి అధికారుల వల్ల ప్రజలకు రక్షణ లేకుండా పోయిందని, ఎన్నికల్లో అరాచక శక్తులను ప్రజలు తమ ఓటుతో తరిమికొట్టాలని సతీష్‌రెడ్డి పిలుపునిచ్చారు. వైఎస్ జగన్ వ్యక్తిత్వాన్ని దెబ్బతీసేందుకు టీడీపీ సోషల్ మీడియా, ఎల్లో మీడియా చేస్తున్న ప్రయత్నాలను ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు. చంద్రబాబు, లోకేష్ రాష్ట్రంలో అరాచక శక్తులుగా మారారని ఘాటుగా వ్యాఖ్యానించారు.

స్థానిక ఎన్నికల వేళ టీడీపీ అరాచకాలు

- వైయస్ఆర్‌సీపీ నేతలు, అభ్యర్థులపై దాడులు.. నామినేషన్లకు అడ్డంకులు



ఏలూరు జిల్లా: వేలేరుపాడులో ఎన్నికల ప్రచారం ముగింపు సమయంలో వైయస్ఆర్‌సీపీ నేత శ్రీనివాస్‌గౌడ్ వాహనాన్ని అడ్డగించి టీడీపీ వర్గీయులు దాడికి పాల్పడ్డారు. ఆయనకు చెందిన ఆస్పత్రిపై కూడా రాళ్లతో దాడి చేశారు.

ఏలూరులో టీడీపీ అక్రమాలను ప్రశ్నించిన అడ్వకేట్ స్వర్ణలతపై దాడి జరిగిందని ఆమె పేర్కొన్నారు. తనపై పిడిగుద్దులు గుద్దడంతో పాటు జుట్టు పట్టుకుని ఈడ్చారని, గతంలోనూ తనపై దాడులు జరిగినా చర్యలు తీసుకోలేదని తెలిపారు.

వైయస్ఆర్ జిల్లాలోని ఖాజీపేట మండలం చెంబులపల్లె క్లస్టర్‌లో నామినేషన్ తిరస్కరణకు కారణం అడిగిన వైయస్ఆర్‌సీపీ మద్దతుదారులపై ఆర్వో ఎదుటే టీడీపీ వర్గీయులు దాడికి పాల్పడ్డారు.

శ్రీసత్యసాయి జిల్లా కదిరిలో ఓటమిని జీర్ణించుకోలేక వైయస్ఆర్‌సీపీ నేతలపై టీడీపీ వర్గీయులు దాడి చేశారని, ఇద్దరు నేతలు తీవ్రంగా గాయపడ్డారు. అనంతరం 19 మంది వైయస్ఆర్‌సీపీ నేతలపై కేసులు నమోదు చేసి, కౌన్సిలర్ సహా తొమ్మిది మందిని రిమాండ్‌కు తరలించారు.

తిరుపతి జిల్లా పాకాల మండలం ఉప్పరపల్లిలో మెజారిటీ ఉన్న వైయస్ఆర్‌సీపీ అభ్యర్థులను కాదని ఉపసర్పంచ్ పదవి టీడీపీకేనంటూ టీడీపీ వర్గీయులు బెదిరింపులకు పాల్పడ్డారని వైయస్ఆర్‌సీపీ వర్గాలు పేర్కొన్నాయి.

గురజాలలో కొన్ని నామినేషన్లు తిరస్కరించడంపై అప్పీల్ చేసేందుకు ఆర్డీవో కార్యాలయానికి వెళ్లిన వైయస్ఆర్‌సీపీ మద్దతుదారులను పోలీసులు అడ్డుకున్నారు. కోర్టు ఆదేశాలతో నామినేషన్ ప్రక్రియకు అవకాశం వచ్చినప్పటికీ అధికారులు స్పందించకపోవడంతో అభ్యర్థులు ఆందోళనకు దిగారు.

బండి ఆత్మకూరులో టీడీపీకి షాక్!

- వైయస్ఆర్‌సీపీలోకి 50 కుటుంబాలు



నంద్యాల జిల్లా: శ్రీశైలం నియోజకవర్గం బండి ఆత్మకూరు మండలం ఏ.కోడూరు గ్రామంలో టీడీపీకి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ఆ పార్టీకి చెందిన కీలక నేతలు, 50 కుటుంబాలు టీడీపీని వీడి వైయస్ఆర్‌సీపీలో చేరారు. శ్రీశైలం నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి సమక్షంలో నంద్యాల పద్మావతినగర్‌లోని వైయస్ఆర్‌సీపీ కార్యాలయంలో వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. మాజీ సాగునీటి సంఘం అధ్యక్షుడు వడ్డు వెంకటరెడ్డి, ఏ.కోడూరు సొసైటీ సింగిల్ విండో చైర్మన్ వై.వి.సుబ్బారెడ్డితో పాటు చాగంటి రామేశ్వరరెడ్డి, చాగంటి నాగేశ్వరరెడ్డి, వడ్డు నాగిరెడ్డి, వడ్డు ప్రతాప్‌రెడ్డి, జమాల్‌బాషా, చెన్నయ్య, సుబ్బు, ఎం.వెంకటేశ్వర్లు తదితరులు వైయస్ఆర్‌సీపీలో చేరారు. టీడీపీ విధానాలు నచ్చకనే ఆ పార్టీ పదవులకు రాజీనామా చేసి వైయస్ఆర్‌సీపీలో చేరుతున్నట్లు వారు తెలిపారు. సాగునీరు అందుబాటులో ఉన్నప్పటికీ రైతులకు సకాలంలో నీరు అందక ఇబ్బందులు పడుతున్నారని వారు పేర్కొన్నారు. శిల్పా చక్రపాణిరెడ్డి నాయకత్వంలో పనిచేసేందుకు నిర్ణయించుకున్నట్లు వెల్లడించారు.

Social Buzz









ప్యాలెస్ ల పేరుతో వైయస్ జగన్ పై చంద్రబాబు దుష్ప్రచారం







అమరావతిలో చంద్రబాబు నిర్మిస్తున్న ప్యాలెస్





ఉండవల్లిలో కృష్ణానది కరకట్ట వెంట చంద్రబాబు నివాసం ఉంటున్న అక్రమ భవనం





కుప్పంలో చంద్రబాబు నివాసం





హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లో చంద్రబాబు ప్యాలెస్



స్వగ్రామమైన నారావారిపల్లెలోని నివాసం



హైదరాబాద్‌లో అత్యంత సంపన్నులు నివాసం ఉండే హైటెక్ సిటీ, కొండాపూర్ ప్రాంతంలో చంద్రబాబు ఫాం హౌస్‌లోని ముందు భాగం

యలహంకలో వైయస్ జగన్ నివాసం పై చంద్రబాబు, టీడీపీ, ఎల్లో మీడియా తప్పుడు పోస్టులు

చంద్రబాబు పూరి గుడిసెల్లో నివశిస్తున్నట్లు.. వైయస్ జగన్ ప్యాలెస్ లో ఉంటున్నట్లు సోషల్ మీడియాలో నీచంగా పోస్టులు పెట్టిస్తున్నారు.

అద్దాల మేడల్లో ఉంటూ అవతలి వారిపై చంద్రబాబు దుష్ప్రచారం చేస్తున్నారు. తాను 5.16 ఎకరాల్లో రాజభవనం కట్టుకుంటూ పేదవాడిననే బిల్డప్‌లు ఇస్తుంటారు.

చంద్రబాబు ప్రస్తుతం అమరావతిలో తన అవినీతి సొమ్ముతో భూమిని కొనుగోలు చేసి..అందులో అత్యంత విలాసవంతమైన రాజమహల్ నిర్మిస్తున్నారు.

అమరావతి నడిబొడ్డున వెలగపూడిలో సర్వే నంబర్ 111, 112, 113, 122, 150, 152, 239లలోని 5.16 ఎకరాలను (25 వేల చదరపు గజాలు) చంద్రబాబు తనయుడు మంత్రి నారా లోకేశ్ భార్య నారా బ్రాహ్మణి పేరుతో రూ.18.75 కోట్లకు కొనుగోలు చేశారు. అంటే గజం రూ.7,500 చొప్పున ఖరీదు చేశారు.

కాగా, చంద్రబాబు అమరావతి ప్రాంతంలో చదరపు గజం రూ.60 వేలు పలుకుతోందని చెబుతుంటారు. ఈ ప్రకారం చూస్తే నాలుగు వైపులా రోడ్డు ఉన్న వెలగపూడిలోని స్థలం విలువ సుమారు రూ.150 కోట్ల వరకు ఉంటుంది.

చంద్రబాబుకు ఇప్పటికే హైదరాబాద్‌లో అత్యంత సంపన్నులు ఉండే జూబ్లీహిల్స్ చెక్‌పోస్ట్ సమీపంలో రూ.వందల కోట్లతో నిర్మించిన భారీ ప్యాలెస్ ఉంది. దీనిని పక్కనున్న భవనాలు, స్థలాలు కొనేసి సువిశాల విస్తీర్ణంలో నిర్మించడం గమనార్హం. 2014–19 మధ్య అధికారంలో ఉండగా దీని నిర్మాణానికి ప్రయత్నాలు ప్రారంభించారు. 2019 ఎన్నికలకు ముందు గృహ ప్రవేశం చేశారు.

అంతకుముందే జూబ్లీహిల్స్‌లో చంద్రబాబుకు సువిశాల విస్తీర్ణంలో ప్యాలెస్ ఉండేది. దానిని కూల్చివేసి.. అధునాతన సాంకేతికత, అత్యాధునిక హంగులతో రాజభవనం నిర్మించుకున్నారు. ప్రపంచవ్యాప్తంగా వివిధ దేశాల నుంచి అత్యంత ఖరీదైన ఉపకరణాలను దిగుమతి చేసుకుని నిర్మాణంలో వినియోగించారు.

ఇక ఉండవల్లిలో కృష్ణా నదీ గర్భంలో చంద్రబాబు నివాసం ఉంటున్న ప్యాలెస్ ఆయన బినామీ లింగమనేని రమేష్ ది. 2015 నుంచి ఇందులో చంద్రబాబు విలాసవంతమైన జీవితాన్ని గడుపుతున్నారు.

ఇవి కాక చంద్రబాబు కుప్పం నియోజకవర్గం శాంతిపురం మండలం శివపురంలో రెండెకరాల్లో మరో ప్యాలెస్ కట్టుకున్నారు. 2025 మేలో గృహప్రవేశం కూడా చేశారు.